# సేవకుడిగా ఉంటా..

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం
- కారు గుర్తుకు ఓట్లు వేసి ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు
- జహీరాబాద్‌లో ఎన్నికల ప్రచారం


న్యాల్‌కల్ : ఖలీల్‌పూర్‌లో మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

జహీరాబాద్/ న్యాల్‌కల్/ ఝరాసంగం, నవంబర్ 11 : అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు కోరారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని గడి(పాత జహీరాబాద్)లోని పలు వార్డులో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పేదప్రజల సంక్షేమం కోసం మంచి మ్యానిఫెస్టో రూపొందించిదన్నారు. అధికారంలోకి రాగానే పేదలకు సంక్షేమ, అభివృద్ధి పథకలు అందజేస్తారన్నారు. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారని పేర్కొన్నారు.


న్యాల్‌కల్ : ఖలీల్‌పూర్‌లో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఏర్పుల నరోత్తం

అధికారంలోకి రాగానే పేదలకు రూ. 400 గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. ఇంటి నిర్మాణానికి గృహలక్ష్మిలో రూ.3 లక్షల ఆర్థిసాయం మంజూరు చేస్తామన్నారు. అర్హులకు పెన్షన్లు ఇస్తామన్నారు. ప్రచారంలో టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, రైల్వే బోర్డు సభ్యుడు షేక్ ఫరీద్, బీఆర్ఎస్ నాయకులు తంజీం, మంకల్ సుభాశ్, శ్రీకాంత్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కలిసికట్టుగా పనిచేద్దాం..

★ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావును గెలిపించాలని డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ కోరారు. న్యాల్‌కల్ మండలం మామిడ్గి గ్రామ శివారులోని ఎస్ఎస్‌వీ రెస్టారెంట్ కన్వెన్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవల్ ఇన్‌చార్జిలతో సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో మాణిక్‌రావు విజయానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టో ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో వైస్‌ఎంపీపీ


జహీరాబాద్ : మాణిక్‌రావును ఆశీర్వదిస్తున్న వేదపడితులు

గౌసుద్దీన్, బీఆర్ఎస్ మం డలాధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, ఆత్మకమిటీ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, నేతలు నర్సింహారెడ్డి, భాస్కర్, పాండురంగారెడ్డి, వీరారెడ్డి, పాండురంగారావు, బస్వారాజ్‌పాటిల్, సంగ్రాంపాటిల్, రాజేందర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, భూమరెడ్డి, తుక్కారెడ్డి, షబ్బీర్‌ఖాన్, మహేశ్, శరణయ్యస్వామి, సర్పంచ్‌లు రవికుమార్, మారుతీయాదవ్, చంద్రన్న, కుతుబోద్దీన్, మల్లారెడ్డి, పీటర్‌రాజ్ పాల్గొన్నారు.

### మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి

మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ ఝరాసంగం మండలాధ్యక్షులు వెంకటేశం అన్నారు. ఝరాసంగం మండలం బీడేకన్నే గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉప సర్పంచ్ జగన్, కార్యకర్తలు సంజీవులు, మల్లన్న, దత్తు, జైపాల్, యేసు, తుక్కన్న, లక్ష్మీనారాయణ, స్వామిదాసు, లక్ష్మణ్, చెన్నారెడ్డి పాలొన్నారు.


న్యాల్‌కల్ : ముర్తుజాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు సతీమణి మధులత

## భర్త కోసం భార్య ప్రచారం


- న్యాల్‌కల్ మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు సతీమణి మధులత ప్రచారం

న్యాల్‌కల్, నవంబర్ 11 : శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సతీమణి మధులత శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి, ఇంటింటికీ వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. అమీరాబాద్, ముర్తుజాపూర్, చాల్కి, న్యామతాబాద్ గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులతోపాటు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చూపుతూ చేపట్టబోయే అభివృద్ధి పనులు, కొత్త స్కీంల గురించి వివరించారు. తెలంగాణ రాకముందు, వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి, ప్రజల జీవితాల్లో మార్పులు గమనించాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి తన భర్తను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.


జహీరాబాద్‌లో ఓటు వేయాలని మహిళ ను కోరుతున్న మాణిక్‌రావు


ఝరాసంగం : కార్యకర్తలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశం


న్యాల్‌కల్ : గంగ్వార్‌లో మాణిక్‌రావుకు మద్దతుగా చిన్నారుల ప్రచారం


న్యాల్‌కల్ : మామిడ్గి శివారులో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్


సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు


జహీరాబాద్‌లోని గడీలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

# కేసీఆర్ సారే మళ్లీ ముఖ్యమంత్రి

- కాంగ్రెస్, బీజేపీ మొసలికన్నీళ్లకు మోసపోవద్దు
- ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఏర్పుల నరోత్తం
- న్యాల్‌కల్ మండలంలో మాణిక్‌రావుతో కలిసి ఎన్నికల ప్రచారం


న్యాల్‌కల్ : ఖలీల్‌పూర్ గ్రామంలో ప్రచార రథంపై మాట్లాడుతున్న గొల్ల జనమ్మ

న్యాల్‌కల్, నవంబర్ 11 : రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ అని, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని ఎస్సీ కులాల సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఏర్పుల నరోత్తం అన్నారు. న్యాల్‌కల్ మండలంలోని ఖలీల్‌పూర్, గంగ్వార్, గణేశ్‌పూర్, హుస్సెల్లి గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ నరోత్తం మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ మొసలి కన్నీళ్లకు మోసపోవద్దని ప్రజలకు సూచించారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ని మరోసారి గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ మహ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా చైర్మన్ ఈదులపల్లి శివకుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే అధోగతి పడుతుందన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. స్థానికంగా ఉండే బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు మాట్లాడుతూ తనను గెలిపిస్తే సేవకుడిలా పని చేస్తానన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

ఖలీల్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కృష్ణ, నరేశ్, పీజీరాజు, పాండు, రాజు, మొగులప్ప, ఆనంద్, శ్రీనివాస్, చాకలి నర్సింహులు, గొల్ల నగేశ్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ అంజమ్మ, వైస్ ఎంపీపీ గౌసుద్దీన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, నాయకులు నర్సింహారెడ్డి, భాస్కర్, వీరారెడ్డి, పాండురంగారావు పాటిల్, బస్వరాజ్‌పాటిల్, పాండురంగారెడ్డి, రాజేంధర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, మాణయ్య, పూర్థచందర్, లక్ష్మయ్య, మల్లప్ప, కిష్టారెడ్డి, గౌసుద్దీన్, వెంకట్‌రెడ్డి, సిద్ధారెడ్డి, శౌకత్‌మియా, నర్సింహారెడ్డి, సర్పంచులు జగదాంబ, జయశ్రీ, లక్ష్మి, సుధారాణి పాల్గొన్నారు.

### మళ్లీ కేసీఆర్ సారే ముఖ్యమంత్రి

ఖలీల్‌పూర్ గ్రామంలో జరిగిన ప్రచార సభలో గ్రామానికి చెందిన గొల్ల జనమ్మ కాసేపు మాట్లాడారు. నాకు ఫించన్ వస్తది. రూ. 200 పింఛన్‌ను రూ.2016లకు పెంచిన ఘనత సీఎం కేసీఆర్ సారుదే. మళ్లీ సీఎం అయితడు. మళ్లోసారి పెంచుతానని హామీ ఇచ్చిన్రు. ఇగ కచ్చితంగా అమలు చేసి తీరుతరు. పెద్దమనుషులు ఇబ్బందులు పడుతారనే ఫించన్ పెంచి ఇస్తానని కేసీఆర్ సారు చెబుతున్నరు. ఇగ ఆయనతో పాటు మాణిక్‌రావు ఎమ్మెల్యేగా గెలుసుడు పక్కా.